# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 104 పేజీలు - 6 శనివారం 08 మార్చి 2025


## సమ్రగ కుటుంబ సర్వే అధ్యయనానికి స్వతంత్ర కమిటీ

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7:సమగ్ర కుటుంబ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధ్యయనం కోసం సామాజిక వేత్తలతో స్వతంత్ర హెూ దా కలిగిన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సలహా కమి టీ సభ్యులతో డిప్యూటీ సిఎం భట్టి సమావేశమ య్యారు. ఆర్థిక, రాజకీయ, విద్య, సామాజిక, న్యాయ అంశాలకు సంబంధిం చిన సమగ్ర సర్వే సమాచారాన్ని విశ్లేష ణ చేసి ఎలాంటి పొరపాట్లకు ఆ స్కారం లేకుండా మేధావులు, సా మాజిక శాస్త్రవేత్తలు కృషి చేయాలని కోరారు. అధ్యయన కమిటీకి జస్టిస్ సుదర్శన్ రెడ్డి చైర్మన్‌గా, రిటైర్డ్ ప్రొఫెసర్ కంచ ఐలయ్య వైస్ చైర్మన్‌గా, ప్రవీణ్ చక్రవర్తి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు ఉపముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ సభ్యులుగా డాక్ట ర్ సుఖదేవ్, రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, శాంత సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, ప్రొఫెసర్ భూక్య భంగ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా జీన్ డ్రీజ్ ఉంటారని వివరించారు.



# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

- డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి7: దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు

వివరాలు 2లో

## 2050 నాటికి దేశంలో 44 కోట్ల మంది ఊబకాయులు:ప్రధాని మోడీ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి7:ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఊబకాయం సమస్యను మరొకసారి ప్రస్తావించారు. 2050 నాటికి 44 కోట్ల మంది భారతీయులు ఊబకాయులు అవుతారని నొక్కిచెప్పేందుకు ఒక నివేదికను ప్రధాని ఉటంకించారు. అది దిగ్భ్రాంతికర, ప్రమాదకర సంఖ్య అని మోడీ పేర్కొన్నారు. ఊబకాయం సమస్యను అధిగమించేందుకు వంట నూనె వాడకాన్ని పది శాతం మేర తగ్గించాలని మోడీ మళ్లీ పిలుపు ఇచ్చారు. సకాలంలో చర్య తీసుకోని పక్షంలో భవిష్యత్తులో భారీ స్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన హెచ్చరించారు. తీర ప్రాంత కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటన సందర్భంగా దాద్రా, నగర్ హవేలి, దామన్, డయ్యూలో రూ. 2500 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం సిల్వాసాలో ఒక ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగించారు. సింగపూర్ ఒకప్పుడు కొద్ది మంది మత్స్యకారులు నివసించిన దీవి అని, కానీ, తన పౌరుల కఠిన శ్రమ కారణంగా స్వల్ప కాలంలోనే అభివృద్ధి చెందిన దేశంగా మారిందని మోడీ సభికులతో చెబుతూ, దాద్రానగర్ హవేలి, దామనఖ డయ్యూ కూడా అదే విధంగా మారవచ్చునని సూచించారు. కేంద్రపాలిత ప్రాంత ప్రజలు ఆ మార్పు తీసుకురాగలరు. ఆ కృషిలో వారికి దన్నుగా నిలిచేందుకు నేను సిద్ధం'

వివరాలు 2లో

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై కేసీఆర్ సమీక్ష


- ఏప్రీల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే



బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

వివరాలు 2లో




## తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7:తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను

వివరాలు 2లో

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

- ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సిఎం రేవంత్
- కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7: పార్లమెంట్ మలివిడత సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం

వివరాలు 2లో



## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7: త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ

వివరాలు 2లో

## ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

- 5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్
- కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం
- సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7: ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో

వివరాలు 2లో



## అర్హులకు రేషన్ కార్డులు ఇస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తొలి అక్షరం/ఖమ్మం,మార్చి7: అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే

వివరాలు 2లో

## మహిళల సాధికారితకు పెద్దపీట

- వారు స్వయం శక్తితో ఎదగాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆర్తికాభివృద్ది
- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీతక్క



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7: మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని,

వివరాలు 2లో

## 2050 నాటికి దేశంలో 44 కోట్ల మంది ఊబకాయులు:ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అని మోడీ ప్రకటించారు. 'దాద్రా నగర్ హవేలి, దామన్ దయ్యూ మనకు కేవలం కేంద్రపాలిత ప్రాంతంకాదు, కానీ మనకు గర్వకారణం, వారసత్వ సంపద. అది విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందింది' అని ఆయన పేర్కొన్నారు. మోడీ ఒక నివేదిక గురించి ప్రస్తావిస్తూ , 2050 నాటికి 44 కోట్ల మంది భారతీయులు ఊబకాయులు అవుతారని, అది దిగ్భ్రాంతికరమని, ప్రమాదకరమని అన్నారు. ప్రతి మూడవ వ్యక్తి ఊబకాయం కారణంగా తీవ్ర రుగ్మతలతో బాధపడవచ్చునని ఆయన హెచ్చరించారు. ప్రజలకు సరసమైన ధరల్లో, నాణ్యమైన జనరిక్ మందులు సమకూర్చడానికి కేంద్రం దేశవ్యాప్తంగా 25 వేల జన్ ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయగలదని మోడీ ప్రకటించారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.


## అర్హులకు రేషన్ కార్డులు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ఏప్రిల్ లోగా బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక: లక్ష్మణ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి7:** ఏప్రిల్ లోపు భాజపా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పూర్తవుతుందని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అనేది గత చరిత్ర అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా భాజపా ఎదిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులను పోటీలో పెట్టిన ఏకైక పార్టీ తమదని చెప్పారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భారాసకు అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసగించిందని విమర్శించారు. ప్రజలను ఆర్థికంగా శక్తిమంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు.



## దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయ పడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ధి జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జరగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళల సాధికారితకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)



ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘం అంటే ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ.. మహిళా సంఘంలో చేరడం వలన ఒక సామాజిక భద్రత ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే 60 ఏళ్లు దాటిన మహిళలకు మహిళా సంఘంలో చేర్చుకుంటున్నామన్నారు. మహిళలు చదువు మానేసి అనేక రకాల మానసిక వేదన గురైన సందర్భాలు ఉన్నాయి.. కాబట్టి 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కూడా మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చుకునే అవకాశం కల్పించామని చెప్పారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీతక్క తెలిపారు. అదానీ, అంబానీలకే పరిమితం అయిన సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి సోదరుడుగా అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారని వెల్లడించారు. మహిళలు ఏ బిజినెస్ పెట్టుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఒక సోదరుడుగా అండదండగా నిలబడి పనిచేస్తున్నారు.. మహిళలంతా ఈ ప్రభుత్వాన్ని దీవించండని మంత్రి సీతక్క పేర్కొన్నారు.


## ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

(మొదటి పేజీ తరువాయి)

ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామకు ఎమ్మెల్సీ ఇస్తే.. పార్టీలో యువతను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

**• ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి7:** గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ÷నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

## బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

**• ఈటలను వేధించి ఎందుకు బటయకు పంపారు • బీసీలపై కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : ఎంపీ రఘునందన్‌రావు**

**తొలి అక్షరం/సిద్దిపేట,మార్చి7:** రాజకీయ లబ్ధికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్ప బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటెలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి.. మరి బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అవకాశం వస్తే బీజేపీలో ఒక మహిళకు ఇచ్చామని గుర్తుచేశారు. మొదటి ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేని ఒకే ఒక కేబినెట్ ఈ దేశంలో ఏదైనా ఉంటే అది కేసీఆర్ కేబినెట్ అని విమర్శించారు. బీజేపీని విమర్శించే ముందుగా బీఆర్ఎస్ చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని చెప్పారు. బీజేపీ వైపు వేలెత్తి చూపించే బదులు ముందుగా బీఆర్ఎస్ నేతలు తప్పులు సరిదిద్దుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు హితవు పలికారు.

# గ్రామపంచాయతీలలో బకాయి పడిన వేతనాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి

- గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు భూక్య నరేష్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర పిలుపులో భాగంగా నెక్కొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ వివిధ పంచాయతీలలో బకాయి వేతనాలు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు బకాయి పడ్డాయని రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల వలె వేతనాలు చెల్లిస్తామని, చెప్పినప్పటికీ వేతనాలు చెల్లించబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని, ప్రకటించినప్పటికీ అట్టి ప్రకటన అమల్లోకి రాలేదని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తామని,చెప్పినప్పటికీ ప్రభుత్వం అనేక పోరాటాల నిర్వహిస్తున్న దాటవేత ధోరణి అవలంబిస్తుందని,రాష్ట్రంలోని అన్ని వర్గాలలో మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కట్టు బానిసల్లా ఉండే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకువచ్చి ఆదివారం సెలవులు .పండుగ సెలవులు. సమయపాలన .ఇటువంటి అమలు కాకుండా దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ఏ శాఖలో లేని విధానాలను ఈ శాఖలో తీసుకొని వచ్చి పంచాయతీ సిబ్బంది ని చాలా ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఈ పంచాయతీ ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని రాబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఏవిధంగానైతే అమలుకు తీర్మానం చేశారో రాష్ట్రంలో 90 శాతం దళితులు ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగుల పట్ల ఇబ్బందికరంగా ఉన్నటువంటి 51 జీవోను సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి గారె చొరవ చూపి చర్యలు చేపట్టాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దుకై అసెంబ్లీలో ప్రకటన చేయాలని పంచాయతీ సిబ్బందికి న్యాయం చేయాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రతి కార్మికుడి కుటుంబం వీధిన పడకుండా 15 లక్షలు అమలు చేయాలని కోరుతూ బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో ఎండల తీవ్రత బాగా పెరిగినందున ఒక్క పూట పనులకు సిబ్బందికి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో భూక్యనరేష్ మండల అధ్యక్షులు చెలకలపల్లి వీరస్వామి మండల ప్రధాన కార్యదర్శి ఈదునూరి సాయిలు మండల ఉపాధ్యక్షులుమేర్గు మదర్ . బి మోహన్. బి భాస్కర్ చెరుకు ప్రభాకర్ కనకం కృష్ణ సింగారపు యాకయ్య మోత వెంకన్న ఇది వెంకటేష్ వల్లందా స్ నాగేష్ మాదారపు రాజు జన్ను సూరమ్మ సింగమాయమా కే బుచ్చమ్మ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ మహిళా శ్రామిక పోరాట దినం సందర్భంగా మహిళా సదస్సు

**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 7:** అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ నరసింహాల పేట మండల అధ్యక్షులు వై క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నర్సింహాలపేట పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా స్త్రీ సామాజిక, ఆర్థిక, రాజకీయ, చిత్రపటంలో వ్యవస్థాపరమైన చెప్పుకోదగ్గ మార్పులు కనిపిస్తున్నాయని దీని వెనుక దశాబ్దాల పోరాటాలు ఉన్నాయన్నారు స్త్రీలు వ్యక్తిగతంగా లింగ వివక్షకు గురికాకుండా సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడంలో వ్యవస్థాపరమైన మార్పులు వచ్చినప్పటికీ ఇంకా పని ప్రదేశాలలో మహిళలకు సురక్షిత వాతావరణం లేదని, పనివేళల్లో, రవాణాలో, మహిళలు సాఫీగా ఉద్యోగం చేసే, ప్రయాణించే పరిస్థితులు లేకపోవడం బాధాకరమని అన్నారు. స్త్రీ అభివృద్ధి దేశాభివృద్ధి అనే నినాదంతో మార్చి 8న అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని ఒక సామాజిక బాధ్యతగా టిపిటిఎఫ్ ప్రజల ముందుకు తీసుకువస్తుందన్నారు. ఈ మహిళా సదస్సును విజయవంతం చేయాలని కోరినారు. ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ వడ్లూరి వేణుగోపాల్, కోట శేఖర్, స్పెషల్ ఆఫీసర్ స్వప్న మేడం, కవితా రాణి, ఇతర మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రెడ్డి మృతికి కారకులు 8 మంది అరెస్టు

**తొలి అక్షరం /నెల్లికుదురు, మార్చి 7:** అక్రమముగా కరెంటు తో వాగులో చేపలు వేటకు వెళ్ళి రెడ్యా మృతికి కారకులైన కేసులో 8 నిందితులను తొర్రూరు సీఐ సమక్షంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ చిర్ర రమేష్ బాబు వెల్లడించారు.ఆయన తెల్పిన వివరాల ప్రకారం గత నెల 19 న,దారం సోత్ రెడ్యా ,దారంసోత్ బీకు, గూగులోత్ రాజు,గుగులోత్ సోముల,గుగులోత్ మోహన్ ,బదావత్ తిరుమలేష్ ,జాటోతు నర్సింహా.జాటోతు నాను లు కలిసి మేచరాజుపల్లి గ్రామ శివారు ఆకేరు వాగులో అక్రమముగా కరెంటు తో చేపలు పడుతుండగా, వారి అజాగ్రతతో జాటోతు రెడ్యా వాగులో ఉండగా విద్యుత్ ప్రవాహంతో జాటోతు రెడ్యా కరెంట్ తగిలి చనిపోవడం జరిగిందన్నారు. అట్టి కేసులోని నిందితులను అరెస్టు మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించడం ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ అక్రమ విద్యుత్ వాడకం చేపల వేట, అటవీ జంతువుల కోసం విద్యుత్ వాడకం చట్ట విరుద్ధమని అట్టివారు శిక్షారులుగా పరిగణించబడతారని హెచ్చరించారు.

## సృష్టికి మూలం స్త్రీ

**తొలి అక్షరం/చిన్న గూడూరు మార్చి 7:** సృష్టికి మూలం స్త్రీ అని, ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే దేవతలు పూజలు అందుకుంటారని మహాబుబాబాద్ కేంద్రీయ విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉండగా రెండో శనివారం కావడంతో శుక్రవారం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ వివిధ రూపాలలో ఉంటూ, కుటుంబ బాధ్యతే కాకుండా, సమాజం పట్ల కూడా ఎంతో బాధ్యతగా ఉంటూ, నేడు విద్యావంతులై పురుషులతో పాటు సమానంగా అన్ని అవకాశాలల్లో పోటీ పడుతున్నారని అన్నారు. స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అయినప్పటికీ కూడా ఇంకా వివక్షత అక్కడక్కడ కనిపించడం విచారకరమని అన్నారు. మానవతా విలువలు అలవర్చుకోని, వాటిని ఆచరించినప్పుడే స్త్రీలపై జరుగుతున్న వివిధ రకాల అఘాయిత్యాలు నివారించవచ్చునని తెలిపినారు. స్త్రీలకు ఉన్నటువంటి చట్టాల పైన ఇంకా లోతైన అవగాహన కల్పించవలసినటువంటి అవసరం ఉన్నదని తెలిపినారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు మరియు ఇతర సిబ్బందికి మెమొంటోలను అందించి సత్కరించినారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి
- గృహిణి టు వ్యోమగామి మహిళలకు ఏదైనా సాధ్యమే




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్07:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో విశాల మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని, వారు గృహిణి నుంచి అంతరిక్షంలో వ్యోమగామి వరకు ఏ బాధ్యతను అయినా విజయవంతంగా నిర్వహించగల సత్తా వారి దగ్గర ఉన్నదని, వారు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదని అందరూ మహిళలు గుర్తించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత

- దేవాలయ అభివృద్ధి పునః ప్రతిష్ఠ కార్యక్రమాలతో గ్రామాల్లో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం
- మోత్కులగూడ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు వై రవీందర్ యాదవ్



**తొలి అక్షరం/నందిగామ, మార్చ్07:** ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, వినాయక స్వామి, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి, పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అన్నారు. భక్తితో భగవంతుని పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని, ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలన్నారు. గ్రామస్తులందరూ ఐక్యతతో దేవాలయాలను అభివృద్ధి చేసుకోవ డం సంతోషకరమన్నారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్ మాజీ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, అశోక్, జె.కె నర్సింలు, రాజు, మాజీ ఎంపీటీసీలు దేవేందర్ యాదవ్, శ్రీశైలం, దార సురేష్, బేగ్, నాయకులు జెట్ట రమేష్, వానరాసి నరసింహా, మహేష్, శివ, చెన్న కేశవులు, కుమార్ గౌడ్, నర్సింహా గౌడ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్యఆతిథిగా హాజరైన షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత







**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్07:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత కార్యక్రమం లో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ మహిళా దినోత్సవం గురించి ప్రాముఖ్యత ను తెలియాపరచారు.నేటి సమాజంలో స్త్రీ ఒక అత్యంత శక్తి గా ఎదిగింది అని మరియు ఇంకా స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అయినా ఎక్కడో ఒక చోట వివక్షత కు గురి అవుతున్నారు. అని ఆవేదన వ్యక్త పరచారు మరియు వారు. మాట్లాడుతూ మహిళలు సాధించిన ప్రతిదానిని జరుపుకునేందుకు మరియు సమానత్వం కోసం పిలుపునివ్వడానికి ఈ దినోత్సవాన్ని ఉపయోగిస్తారు. ప్రపంచ సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలను ఏకతాటిపైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్న ఐక్యరాజ్యసమితి (యూఎన్) ఈ సంవత్సరం థీమ్ “అన్ని మహిళలు మరియు బాలికల కోసం: హక్కులు. సమానత్వం. సాధికారత” అని పేర్కొంది అని తెలియ పరచారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల మాతృ మూర్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వినోద కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల మహిళా ఉపాధ్యాయులను మరియు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

## ఆధ్యాత్మిక జీవనం ముఖ్యం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మోత్కూల గూడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్ శ్రీ ఆంజనేయస్వామి వారికీ ప్రత్యేక పూజలు





**తొలి అక్షరం/నందిగామ, మార్చ్07:** సమాజంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని మోత్కూల గూడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యేల ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం మోత్కూల గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెట్ట మహేందర్ మాట్లాడుతూ మా గ్రామ శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు వినాయక ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవలయ కమిటీ, గ్రామ పెద్దలు, యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# దాట్ల హైస్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 07:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో ముందస్తుగా శుక్రవారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ సందర్బంగా హెచ్ ఎం మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం, ఎనిమిది గంటల పనికోసం, సమాన పనికి సమాన వేతనం కోసం పోరాడి తమ హక్కులు సాధించిన సందర్బంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం లేదా అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం జరుపుకుంటున్నామని, ఈ సందర్బంగా రక్తపు ముద్దకు ప్రాణం పోసి మనకు రూపం ఇచ్చి, ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి మనకు గొప్ప జీవితం ఇచ్చి నందుకు అమ్మకు ఎప్పుడు ఋణ పడి ఉండాలని, ఆడవాళ్ళైనా అమ్మమ్మ, నానమ్మ అక్క, చెల్లి, భార్య కూతురు మొదలగు వారిని గౌరవించాలని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా టీచర్స్ స్వప్న, రోషిణి, మాధవి, గ్రామపంచాయితీ సిబ్బందిని, స్కావేంజర్స్ ని, వంట సిబ్బందిని పాఠశాల హెచ్ ఎం మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, యాక స్వామి కారోబార్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి: ఎస్సై చిర్ర రమేష్ బాబు..



**తొలి అక్షరం/నెల్లికుదురు, మార్చి 7:** మహిళలు అన్ని రంగాల్లో మునుముందుకు సాగాలని స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబు పిలుపు నిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలోఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో తనదైన ముద్ర వేసుకోవడం అభినందనీయమన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని అన్నారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.సమస్య ఎదురైనప్పుడు మహిళలందరూ ఆత్మస్థైర్యంతో, ఐక్యమత్యంతో పరిష్కరించుకోవాలని కోరారు. లింగ వివక్షత నిర్మూలన కోసం, మహిళా సాధికారత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, సావిత్రిబా పూలే లు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. **సావిత్రి బాపూలే,మదర్ థెరిసాలు నేడు ఆదర్శం: కళాశాల ప్రిన్సిపాల్ అరిగకుడి శ్రీనివాసరెడ్డి..**సావిత్రిబాపూలే మదర్ తెరిసాలు నాడు చేసిన సంఘసంస్కరణలను ఆదర్శంగా తీసుకుని నేటి మహిళలు ఉన్నతస్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, విద్యతోనే కుటుంబ పరివర్తన భవిష్యత్ తరాలకు నాందిగా మహిళలు నిలవడంజరుగుతుంద న్నారు. అనంతరం పరీక్ష విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఎల్.సవిత, ఆశా వర్కర్ బి. విమల లను శాలువులతో ఘనంగా సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# జీపి కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

- ఎంపీడీఓ బాలరాజుకు వినతి పత్రం అందజేత



**తొలి అక్షరం/నెల్లికుదురు, మార్చి 7:** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య నేతృత్వంలో స్థానిక ఎంపీడీవో బాలరాజుకు డిమాండ్ లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతినెల జి పి కార్మికులకు నేరుగా తమ ఖాతాలోకే వేతనాలు చెల్లించే విధంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆ హామిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. జిపి కార్మికుల పెండింగ్ లో ఉన్న డిమాండ్ లను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వేతనాలు ఇవ్వాలి, కనీసవేతనం, 26వేలు, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించా లన్నారు. 51,జి ఓ,సవరణ చేయాలన్నారు.ప్రతి నెల జీతం ఇవ్వాలి డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు చాందు, పాషా, హేచ్, వెంకన్న, యాకన్న, హన్మ,తదితరులు పాల్గొ న్నారు.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామానికి చెందిన ముంజాల శోభ-వెంకన్న గౌడ్ ల కుమారుడు సాయికుమార్ గౌడ్-వర్ష ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సూరిపెల్లి సొసైటీ చైర్మన్ గంటా దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపిరెడ్డి,సూరిపల్లి మాజీ ఎంపీటీసీ మాదాటి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు మందుల కవిరాజ్, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మిర్చి రే(ఘు)టుకు రైతు విలవిల ..

- అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి
- మిర్చి రైతు పరిస్థితి ఆగమ్య గోచారం
- మిర్చికి క్వింటాల్ 25 వేలు ధర ప్రకటించాలి: సిపిఐ డిమాండ్





**తొలి అక్షరం/నెల్లికుదురు, మార్చి 7:** నేడు మిర్చి పండించిన రైతు క్వింటాల్ రేటు పూర్తిగా పడిపోవడంతో రైతు పరిస్థితి అగమ్య గోచరముగా తయారైలా డుతున్నాడు. శుక్రవారం నెల్లికుదురు మండల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సమితి మండలంలోని శ్రీరామగిరి వెంకటాపురం, గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు సూటి వెంకటరెడ్డి సిపిఐ మండల కార్యదర్శి వైశ్య స్వామి సిపిఐ సీనియర్ నాయకులు చిర్ర వెంకన్న గౌడ్ నేతృత్వంలో క్షేత్రస్థాయిలో ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి, సీనియర్ నాయకులు చిర్ర వెంకన్న గౌడ్ లు మిర్చిపంట వేసిన రైతులను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,రైతు పండించిన మిర్చి పంటను పరిశీలించినట్లయితే ఎకరా పెట్టుబడి సుమారు లక్ష అరవై వేలు కాగా అట్టి పంటలకు వివిధ రకాల వైరస్ లు మచ్చ తెగులు రావడంతో మిర్చి రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మిర్చి పండించిన రైతులు మార్కెట్లో "అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి" అనే చందంగా తయారై యిందని వారు ఎద్దేవా చేశారు.రైతులు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి క్వింటా మిర్చి ధర 11,500 ప్రకటించడం కంటే క్వింటా మిర్చి ధర 25000 ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతే రాజు అని చెప్పుకుంటూ రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకించాలని మిర్చి రైతులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండేటి శంకర్ రెడ్డి, మిషిని యాకయ్య, శ్రీనివాస్ బిక్షం, మెరుగు ఎల్ల గౌడ్, తోటి శ్రీనివాస్ రెడ్డి మిషిని నర్సయ్య, మెరుగు వెంకన్న నాగేష్, తూటి యాదగిరి శ్రీరామ్ నరసయ్య తూటి సునీత, మిషిని రామతార శోభ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..!!



**తొలి అక్షరం/నెల్లికుదురు, మార్చి 7:** నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను నిర్వహించి అబ్బురపరిచారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఆయా తరగతి పాఠ్యాంశాలను బోధించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ ఎం గా వ్యవహరించిన విద్యార్థినీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనదని, విద్యార్థుల అభివృద్ధిని ఆకాంక్షించే ఏకైక వృత్తి అని కొనియాడారు. . అనంతరం ప్రధానో పాధ్యాయురాలు కే. పద్మావతి మాట్లాడుతూ స్వయంపాలన ద్వారా విద్యార్థులకు బోధన అనుభూతిని కల్పించే అవకాశం కేవలం విద్యావ్యవస్థలో మాత్రమే సాధ్యమని, విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో గొప్పవారై సమాజానికి మంచి చేయడంలో ముందుండేలా రూపుదిద్దుకోవాలని సూచించారు.నేడు స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తు తరానికి టీచర్లుగా తయారయ్యేలా విద్యాభ్యాసం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓగా పరమేష్, డీఈవోగా గౌతమ్, ఉపాధ్యాయులుగా నందిని, రమ్యశ్రీ ,భరత్, నవదీప్, హర్షవర్ధన్,లోహిత్, నీక్షిత , నిత్యశ్రీ,మమత, శశి దీక్షిత్, ప్రణయ్ తదితరులు వ్యవహరించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు హరినాథ్, శ్రీనివాస్, సుకన్య, రమేష్ ,వీరేందర్, సంగ శ్రీనివాస్, సయ్యద్, మమత, సి ఆర్ పి కవిత, గ్రామస్తులు ,పాఠశాల దాతలు వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీల గెలుపుతో పెద్దవంగరలో విజయోత్సవ సంబరాలు

**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 7:** కరీంనగర్ -మెదక్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లుగా మల్కా కొమరయ్య అంజి రెడ్డి గెలుపుతో భారతీయ జనతా పార్టీ పెద్దవంగర మండల కమిటి ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు టపాకాయలు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలొ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన భాజపా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్. హాజరై మాట్లాడుతూ మల్క కొమరయ్య , అంజిరెడ్డి గెలువటం తో దాదాపు తెలంగాణలో 40 శాసనసభ స్థానాలలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ,మేధావులు భారతీయ జనతా పార్టీని ఆదరించారని దానితో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ మొదటి స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో మొత్తం తెలంగాణలో కూడా ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని ,అత్యధిక స్థానాలలో భాజపాను గెలిపించి అధికారంలోకి వచ్చే విధంగా చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు తలారి సోమయ్య. జలగం ఆనంద్.మండల నాయకులు సాయిని రవి. సోషల్ మీడియా కన్వినర్ కట్టొజ్ భాస్కర్.బీజేవైఎం మండల అధ్యక్షులు మెరుగు సందీప్. బూత్ అధ్యక్షులు బానోత్ బాలు. కోట కుమార్.బైనా కిరన్.ముద్దబోయిన శ్రీకాంత్.సందీప్. తదితరులు పాల్గొన్నారు






# జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లిలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ పై అవగాహన కార్యక్రమం

**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 07:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లి లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మంజుల అధ్యక్షతన "గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు చైల్డ్ సేఫ్టీ ,ఎంపవర్మెంట్ ,విద్య ,చైల్డ్ అబ్యూజింగ్ ,సైబర్ క్రైమ్ ,గుడ్ టచ్, బాడ్ టచ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేడీ కానిస్టేబుల్ స్వాతి పాల్గొని పై అంశాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో GCEC ఇన్చార్జి బి కవిత మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాటు సార కేంద్రాలపై తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేట పరిధిలో నెక్కొండ మండలం మహబూబ్ నాయక్ తండ లో పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 12 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని, 800 వందల లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేయడం జరిగింది. బానోతు బోధ సన్నప్ రాములు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి నెక్కొండ ఎస్సై మహేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి హాని కలిగించే నాట్ సారా కేంద్రాలు లేకుండా చేయడమే ప్రధాన మార్గమని, సమాజంలో యువత, అదేవిధంగా మత్తు పనీలకు అలవాటైన చాలా కుటుంబాలు రోడ్డున పడడం జరుగుతుందని, కనుక పెద్ద మొత్తంలో సార కేంద్రాలను కచ్చితంగా నిషేధించాలని, గుడుంబా స్తవురాలను నిర్వహిస్తున్న గ్రామ స్థాయిలో తాండ వాసులకు అవగాహన కల్పించడం జరిగింది.

# ఘనంగాస్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 7:** నరసింహుల పేట మండలం లోని ఎంపీపీ ఎస్ పెద్ద నాగారం లో స్వయం పరిపాల దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిపారు .ఇందులో ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయ పాత్ర పోషించారు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనది మరియు అనేక సవాలతో కూడుకున్నది విద్యార్థులను తరగతి గదిలో హ్యాండిల్ చేయడం సమస్యతో కూడుకున్నదని వారు వివరించారు. అలాగే ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి రామ్మోహన్ పెద్దనాగారం కాంప్లెక్స్ హెడ్ మిస్ట్రెస్ జానకి సుమన ,ప్రాథమిక పాఠశాల పెద్దనాగారం హెడ్మాస్టర్ విష్ణువ ర్ధన్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం నరసింహులు రాజు, బాలాజీ రవి మరియు సి ఆర్ పి నాగేశ్వరరావుపాల్గొన్నారు విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత గొప్పదనం గూర్చి వివరించి విద్యార్థులను అభినందించారు. ఎంఈఓ కాంప్లెక్స్ హెడ్ మిస్ట్రెస్ విద్యార్థులకు విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు చక్కగా చదువుకొని భవిష్యత్తులో గొప్పవారు కావాలని సమాజానికి సేవ చేయాలని వారు చెప్పడం జరిగింది తదనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ ప్రోగ్రాం లో డీఈవోగా నిహారిక ఎంఈఓ గా బిందు హెడ్మాస్టర్ గా జస్వంత్ చాలా చక్కగా ఒదిగి ఆయా పాత్రలకు అందం తెచ్చారు.



# శ్రీ సాయి స్కూల్‌లో ఘనంగా టీచర్స్ డే





**తొలి అక్షరం/పాపన్నపేట మర్చి 07:** పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన ఈ సందర్భంగా డిఈఓగా సంకీర్తన, ఎంఈఓ గా నితీష్, కరెస్పాండెంట్ శృతి,ప్రిన్సిపల్ అవంతిక, వైస్ ప్రిన్సిపల్ మైథిలి,పి టి సంజయ్, హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు , హరీశ్వర్, పిజ్జా, తైసిన్ సుల్తానా, వన్ వై,అక్షిత, ధనుశ్రీ.,మణికంత, అరవింద్,కార్తీక్,అరవింద్,గణేష్, అభిలాష్,హరీశ్వర్, నిఖిల్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు పాఠశాల మేనేజ్మెంట్‌భాస్కర్,నరేష్,శివ,మహేష్‌ను బహుమతులు అందజేశారు

# మెయింటెనెన్స్ దృష్ట్యా విద్యుత్తుకు అంతరాయం

**తొలి అక్షరం/మంథని:** శనివారం రోజున ఉదయం 08:00 గం”ల నుండి 10:00 గం”ల వరకు మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ ఉప కేంద్రములో విధ్యుత్ నిలిపి వేయబడును. విద్యుత్ ఉపకేంద్రం అత్యవసర మారమ్మత్తుల దృష్టా విద్యుత్ ఉప కేంద్రము పరిదిలో విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేస్తూ అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ ఎం.రాజేష్ విజ్ఞప్తి చేశారు..


# పెద్దపల్లి డిసిపిగా కరుణాకర్

## - డిసిపి చేతన ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ.

**తొలి అక్షరం/పెద్దపల్లి: మార్చి 7 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం పలువురు ఐపిఎస్ లను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఐపీఎస్ ల బదిలీలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి డిసిపి గా పనిచేసిన చేతనను ఉమెన్స్ సేఫ్టీ వింగ్ కు బదిలీ చేశారు. కాగా వెయిటింగ్ లో ఉన్న నాన్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పి కరుణాకర్ ను పెద్దపల్లి డిసిపిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఏసీబీకి చిక్కిన మరో అవినీతి చేప ...

## - ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్..



**తొలి అక్షరం/ధర్మపురి మార్చి 7:** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సి పల్ కమిషనర్ శ్రీనివాస్ ఎసిబికి పట్టుబడ్డారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన బిల్లులను అడిషనల్ కలెక్టర్ ఆమోదా నికి పంపించేందుకు గాను 20 వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీనితో బాధితులు ఏసిబిని ఆశ్రయించగా ఆయనను మున్సిపల్ ఆఫీసులోనే డబ్బులు తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. శ్రీనివాస్ పై కేసు న మోదు చేసి ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# నేడు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ రాక

## - హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక కార్యక్రమం

**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 7:** ( నేషనల్ లోక్ అదాలత్ అండ్ కమ్యూనిటీ మీడియేషన్ ప్రోగ్రాం)ను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించే ఈ కార్యక్రమం నేడు(శనివారం) ఉదయం 9:30 ప్రారంభం అవుతుందన్నారు. భాగంగా సామాజిక మధ్యవర్తిత్వ వాలంటీర్లతో రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ సమావేశమవుతారని జస్టిస్ క్షమా దేశ్ పాండే పేర్కొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



**తొలి అక్షరం/నరసింహులపేట.మార్చి 07:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చౌడవరపు శ్రీనివాస్ మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన తొలి అక్షరంతో మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన ముఖ్యమైనవి అని నామ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తెలంగాణ నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేసారని కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, , కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాలను అమలు చేశారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత నాటి సీ.ఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. మహిళా వ్యాపార వృద్ధికి వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు రాష్ట్రంలో మహిళల స్థాయిని పెంచాయని తెలంగాణలోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్ధత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాదిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని తెలిపారు.

# ముస్లిం సోదరుల అతి పవిత్ర మాసం రంజాన్ మాసం

- రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్
- ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో ఇఫ్తార్ విందు
- ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/ఫరూక్ నగర్, మార్చ్07:** ముస్లిం సోదరుల సాంప్రదాయ పండుగలలో అతి ముఖ్యమైన అతి పెద్దదైన పండుగ రంజాన్ పండుగ.రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లింలందరూ 30 రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తారు. ఉపవాస దీక్షలో ఉన్నవారికి దీక్ష అనంతరము ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తే ఎంతో కొంత పుణ్యం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు.అలాగే ఈరోజు ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో ముస్లిం సోదరులకు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఈరోజటి ఉపవాస దీక్షను ముస్లిం సోదరులతో పూర్తి కావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో వారితోపాటు ఇఫ్తార్ విందులో పాల్గొనడం పుణ్య కార్యమేనని, ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇస్తారు విందు ఇవ్వడం భగవత్ కార్యంలో ఒక చిన్న భాగమేనని, ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన అనంతరం రంజాన్ పండుగను శుభప్రదంగా చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పర్వేజ్,కొదుర్గు జడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ, మొగిల్లిగిద్ద మాజీ ఎంపిటిసి రాదాక్రిష్ణ,గుట్ట రాజు,విలెజ్ ప్రెసిడెంట్ బాల్ రాజ్, అన్వారీ రాజు,మైపాషా, అబ్దుల్ గఫార్, మహబూబ్ షా,అబ్దుల్ రజాక్,కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృది చెందితేనే సమాజము అభివృద్ధి

- నేడు మహిళా సదస్సును విజయవంతం చేయాలి
- టిపిటిఎఫ్ మండల శాఖ
- టీపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), మార్చి7:** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే ఆ సమాజము అభివృద్ధి చెందుతుందని టీపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ అన్నారు.ఈ నెల 8న మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కరపత్రాన్ని ఎంపియూపిఎస్ బొడ్లాడ నందు టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక,సమానత్వాన్ని కల్పించినప్పుడే ఆ సమాజం ఆ దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.అలాగే మహిళ సాధికారత సాధించాలని కోరారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఒక సామాజిక బాధ్యతగా తీసుకుంటుంది అని తెలిపారు.నేటి కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాసరెడ్డి,ఎం.మోతిరాం, పి. పావని,ఎం. రుద్రమరాజు, కె.రాంబాబు, ఎం.రామ్మూర్తి, కె.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న అరవింద స్కూల్ విద్యార్థిని భవిత శ్రీ




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), మార్చి7:** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థిని రాగి భవిత శ్రీ (5వ తరగతి) పేయింటింగ్ (సిపిఓ) విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకుంది.ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టాపర్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి,సినీ నటులు అశోక్ కుమార్,జెన్ని,ఘర్షణ శ్రీనివాస్,ప్రముఖ సైకాలజిస్ట్ బీవీ సత్య నగేష్, ఐబిఓ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమొంటోను అందజేశారు.గత నెల 9న ఖమ్మం పట్టణంలో జరిగిన స్టేట్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్ కు పాఠశాల నుండి 8 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరు కాగా ఆర్ భవిత శ్రీ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైంది.గత సంవత్సరము కూడా అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థిని సుతారి సంకీర్తన (6వ తరగతి) గణిత శాస్త్రంలో రాష్ట్రస్థాయి అవార్డును అందుకుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ తెలంగాణ ఇన్చార్జ్ కావ్య,ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్ అజిత్ బేగ్,గాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, నాగసాయి,తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి పూట తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్

- బంగారు వస్తువులను దొంగతనం

## చేయు నేరస్తులను అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు

**తొలి అక్షరం/షాద్ నగర్, మర్చి07:** రాత్రిపూట తాళాలు వేసిన ఇట్లనే టార్గెట్ చేస్తూ విలువైన బంగారు వస్తువులను దొంగతనం చేయు నేరస్తులను అరెస్టు చేసినట్టు షాద్నగర్ పోలీసులు తెలిపారు. షాద్నగర్ ప్రశాంత్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శానముని నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఫిబ్రవరి 20వ తేదీన సమయం 5 గంటలకు ఫిర్యాదారుడు తన సొంత తమ్ముడు వివాహము ఉన్నందున తన సొంత గ్రామము ఐన అంతారం, నందిగామ మండలము కి వాళ్ళు ఉంటున్న ఇల్లు కి తాళము వేసి కుటుంబం తో సహ వెళ్ళినారని అయితే ఫిబ్రవరి 26వ తేదీ నాడు నాడు ఉదయం 8 గంటల సమయం లో అదే కాలనీ లో ఉండే విష్ణు మూర్తి అనే వ్యక్తి ఫిర్యాదారుని కి ఫోన్ చేసి ఫిర్యాదారుని యొక్క ఇల్లు డోర్ లు తెరిచి ఉన్నాయి అని చెప్పగా ఫిర్యాదుదారుడు వెంటనే వచ్చి చూడగా మెయిన్ డోర్ తాళము విరగొట్టబడి ఉన్నది మరియు లోపలికి వెళ్ళి చూడగా బీరువా యొక్క తాళము విరగొట్టబడి ఉండి బీరువా లో ఉన్నబంగారు వస్తువులు 1) బంగారు పూస్తేల తాడు-3 తులము, 2) బంగారు చైన్ ఒక తులము 3) రెండు చేతి ఉంగరాలు కలిపి ఒక తులము మరియు కొంత నగదు కంపడటం లేదు అని ఫిర్యాదారుడు షాద్ నగర్ పోలీసు స్టేషన్ కి వచ్చి ఫిబ్రవరి 26వ తేదీ నాడే ఫిర్యాదు చేయగా ఇట్టి విషయం లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో బాగంగా మార్చి 5వ తేదీ నాడు నాడు ఇట్టి కేసును షాద్ నగర్ పోలీసు వారు సాంకేతిక సాక్ష్యం ఆదారంగా కేసును ఛేదించి నిందితులు అయిన ప్రదీప్ సూర్యవంశీ మరియు అమిత్ చౌహాన్ లను అరెస్టు చేసి విచారించగా నిందితులు రాత్రిపూట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళము లను విరగొట్టి ఇండ్ల లలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతాము అని ఒప్పుకునారు. నిందితుని వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసు కు సంబంధించిన గోల్డ్ రెండు నల్లపూసల దండ, ఒక జత 1 గ్రాము గోల్డ్ గాజులు, ఒక 1 గ్రాము గోల్డ్ ఉంగరము, ఒక 1 గ్రాము గోల్డ్ చైన్, కొన్ని చిల్లర పైసలు, వెండి మూత నిందితుల వద్ద నుండి స్వాదీనపర్చుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది. ఈ కేసు లక్ష్య చేదనలో శంషాబాద్ డీసీపీ రాజేశ్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ శ్రీ నరసింహ గౌడ్ ఐపీఎస్, మరియు షాద్ నగర్ ఏసీపీ సిహెచ్. రంగస్వామి పర్యవేక్షణలో, శ్రీ కె విజయ్ కుమార్, ఇన్.స్పెక్టర్, ఎస్ వెంకటేశ్వర్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి, క్రైం డిప్యూటీ సబ్ ఇన్స్పెక్టర్ జి శివ రెడ్డి మరియు నేర విభాగం కానిస్టేబుల్ లైన మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్రపోషి%శీ%చినారు. మరియు వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.**నేరము చేయు విధానము:** ఇట్టి నేరాలకు పాల్పడిన నేరస్తులు రాతిరి పుట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళము లను విరగొట్టి ఇండ్ల లలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతారు. **నిందితుల వద్ద నుండి స్వాదీనపర్చుకున్న వస్తువులు:** 1) 1 గ్రాము గోల్డ్ రెండు నల్లపూసల దండ 2) ఒక జత 1 గ్రాము గోల్డ్ గాజులు 3 ఒక 1 గ్రాము గోల్డ్ ఉంగరము. 4) ఒక 1 గ్రాము గోల్డ్ చైన్ 5) కొన్ని చిల్లర పైసలు 6) వెండి మూత **నిందితుల వివరములు :** ఏ1- ప్రదీప్ సూర్య వంశీ తండ్రి పురుషోత్తం సూర్య వంశీ , వయసు : 25 సంవత్సరాలు , కులం : చౌదరి , ఓసీసీ : లేబర్, ర్ /ఓ ఉదియా మొహాల్ల , బాబు జగ్జీవన్ రామ్ వార్డ్ నం : 19, ఎన్ జికే గీక్ మూర్వరా గ్రామం మరియు మండలం, కథని జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుత నివాసం శ్రీనగర్ కాలనీ , టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రక్కన, చట్టాలపల్లి గేట్ వద్ద షాద్నగర్ టౌన్. ఏ2- అమిత్ చౌహాన్ తండ్రి ప్రమోద్ చౌహాన్ , వయస్సు : 24 సంవత్సర, కులం : చోహాన్ , వృత్తి : లేబర్, తండ్రి 8 ఈడబ్ల్యూఎస్, ఎన్ కె జె కాలనీ , కత్ని జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రం .ప్రస్తుత నివాసం శ్రీనగర్ కాలనీ , టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రక్కన, చట్టాలపల్లి గేట్ వద్ద షాద్ నగర్ టౌన్.



# మహిళలు మహనీయులు

- నేడు మార్చి 8 మహిళా దినోత్సవం
- మానవీయ ప్రదాత లుగా సమాజానికి ప్రతీకలు
- ఆదర్శవంతమైన జీవన విధానాలకు ప్రతిబింబాలు
- అన్ని రంగాల్లో సాధికారత దిశగా ముందడుగు
- మానవీయ జీవనంలో మహిళల పాత్ర అద్వితీయం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి7:** సమాజంలో మహిళలు ఇంట బయట సంస్కృతి సాంప్రదాయాలకు కట్టుబాట్లకు అనుగుణంగా ఆదర్శవంతమైన జీవన విధానాల్లో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ మానవ మనుగడలో జీవన ప్రదాత లుగా సమాజంలో ఉన్నత పాత్ర పోషిస్తున్న మహిళలు అభినందనీయులు అది నుండి నేటి అధునాతన నాగరిక ప్రపంచంలో ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో మహిళలు ప్రతిభను చాటుతూ అందరి మన్ననలు పొందుతూ సామాజిక అభివృద్ధిలో తమ వంతు కర్తవ్యాన్ని నిస్వార్థంగా పోషిస్తున్న మహిళలు ఆదర్శప్రాయులు.మానవ జీవన విధానాల్లో ఆది నుండి నేటి ఆధునిక సమాజం వరకు మానవీయ విలువల్లో మానవీయ కోణంలో మహిళలు లేని ఏ చరిత్ర ఊహించడం సాధ్యం కాదేమో అనంత కాలగమనంలో చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిన చారిత్రక అంశాల్లో దేశ సంస్కృతి సాంప్రదాయాలకు జీవన విధానాల్లో నూతన ఒరవడితో దూసుకెళ్తున్న మహిళలు ఎన్నటికీ మహనీయులు.భారతీయ సనాతన సంప్రదాయాల్లో పురాణ ఇతిహాసాల్లో పురుషులకు సమానంగా మహిళా అభ్యున్నతి గౌరవప్రదమైన జీవన విధానాలు చరిత్రలో మహిళలను దేవతా శక్తిగా కీర్తించిన బడిన తీరు అమోఘం అనిర్వచనీయం మహిళలు సమాజ నిర్మాణంలో తమదైన అద్భుతమైన పాత్రను పోషిస్తూ కుటుంబ వ్యవస్థ అనే విధానంలో మాతృ మూర్తిగా భావితరాలకు మానవ మనుగడలో పురుషులతో సమానంగా పురోగమిస్తున్న మహిళలు ముందు తరాల జీవన విధానాలకు ఆశాజ్యోతులు. నేటి ఆధునిక సమాజంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో తామేం తక్కువ కాదంటూ విద్యా వైద్య రాజకీయ ఆర్థిక అనేక రంగాల్లో దేశ అభ్యున్నతి లో ముందు వరుసలో కి దూసుకుపోతున్న మహిళలు విశేష ప్రతిభ పాటవాలను చూపుతూ దేశ సమైక్యత సమగ్రత దేశ అభ్యున్నతి లో తమదైన ప్రత్యేకతను చాటుతున్న మహిళలు మానవ జీవన విధానంలో మహిళలు లేని జీవన విధానం అసాధ్యమే మరి.. భాష వేషధారణ వేరైనా ప్రపంచంలో మహిళలకు ప్రత్యేక గౌరవ స్థానం ఉంది గృహిణిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ కుటుంబ పోషణ నలో కీలకపాత్ర వహిస్తూ సామాజిక బాధ్యత నెరిగి దేశీయ సమాజంలో ఆయా ప్రాంతాల సంస్కృతి సాంప్రదాయాలకు కట్టుబాట్లకు అనుగుణంగా బాధ్యతతో వ్యవహరిస్తూ ముందు తరాల వారికి దిక్సూచిగా నిలుస్తున్న మహిళలు మానవ జీవన మనుగడలో చిరస్థాయిగా నిలిచిపోతారు అనడంలో అతిశక్తి లేదు.కాలాలు మారుతున్న కాలచక్రంలో మానవ నాగరిక విధానాల్లో ప్రతి అంశం మహిళల చుట్టే పరిభ్రమిస్తూ ఉన్న సందర్భాలు అనేకం అందుకే మహిళల ప్రాధాన్యత సూర్యుని వెల్తురు ఉన్నంతవరకు నిరంతరం ప్రతిబింబిస్తుంది నే ఉంటుందనడంలో సంశయం లేదు.మహిళలు స్వశక్తితో ప్రతిభ నైపుణ్యాలతో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో తమ వంతు పాత్ర పోషిస్తూ నేటి అధునాతన శాస్త్ర సాంకేతికతను ఒడిసి పట్టుకొని పురుషులతో సమానంగా అవసరాలకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలకు తమ వంతుగా కృషి చేస్తుండడం గమనార్హం.నేటి సమాజంలోని మహిళలు పురుషులతో సమానమైన హక్కులు కల్పించే దిశగా కార్యక్రమాల రూపకల్పన జరుగుతున్న సందర్భంలో దేశ రాజకీయ వ్యవస్థలో రాజుల కాలం నుండి నీటి వరకు మహిళల పాత్ర గణనీయంగా ఉన్నందున మహిళా సాధికారత దిశగా ప్రభుత్వాలు తమ వంతు సహకారం అందిస్తుండగా మహిళలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లాంటి అనేక అంశాల్లో రక్షణ కల్పించే దిశగా ఇంకా అనేక చట్టాలను రూపకల్పన చేయాల్సి ఉంది అంతేకాకుండా సమాజంలో స్వశక్తి గా మహెూన్నతమైన అద్వితీయ శక్తిగా ఎదిగేందుకు మహిళలకు మరింత ప్రాధాన్యత క్రమాన్ని అందించేందుకు చట్టాల రూపకల్పన జరుగుతుండడం శుభ పరిణామమే ఏదేమైనప్పటికీ ఆది నుండి నేటి వరకు ఇప్పటికీ ఎప్పటికీ భవిష్యత్తులో మహిళల ప్రాధాన్యత చిరస్థాయిగా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు.

– (దాడి శెట్టి శ్యామ్ కుమార్)



## ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు ముఖ్యం

భారత్ నుంచి వచ్చే ఫార్మాస్యూటికల్స్‌తో సహా అనేక కేటగిరీల దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం అనేక ప్రకంపనలకు దారితీస్తోంది. ఇలాంటి ప్రతీకార సుంకాలవల్ల భారత్‌లోని ఫార్మారంగానికి ఎదురయ్యే సమస్యలు ఎలా ఉన్నా అమెరికా ఆరోగ్య భద్రతా వ్యవస్థకే ఎక్కువ నష్టం కలుగుతుందని అనేక మంది నిపుణులు ఉదహరిస్తున్నారు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తుల్లో జనరిక్, భారీ డ్రగ్స్, వ్యాక్సిన్లు, కేన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమయ్యే బయోసిమిలర్స్ ఉంటాయి. అమెరికాలో ప్రిస్క్రైబ్ చేసిన సగానికి మించి జనరిక్ ఔషధాలు భారత్‌నుంచి ఎగుమతి అవుతున్నవే. భారత్, చైనా నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే అతి చవకైన జనరిక్ ఔషధాలవల్ల అమెరికా ఆరోగ్యభద్రతా వ్యవస్థ 2022లో 408 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేయగలిగింది.భారత్‌కు చెందిన 50 బిలియన్ డాలర్ల ఫార్మా పరిశ్రమకు చెందిన సగానికి సగం ఎగుమతులు ప్రపంచం మొత్తం ఎగుమతుల్లో మూడో స్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ నుంచి దిగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు విధించడం కేవలం భారత ఔషధ కంపెనీలకే కాదు, అమెరికా ప్రజారోగ్య వ్యవస్థపై కూడా తీవ్ర పరిణామాల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ పరిస్థితుల్లో భారత ఫార్మారంగం తాను ఉత్పత్తి చేసే ఔషధాల నాణ్యతలో ఎలాంటి కళంకం లేకుండా ఉన్నత ప్రమాణాలు పాటించవలసి ఉంది. గతంలో భారత్‌లో తయారైన ఔషధాలు రోగులపై దుష్పరిణామాలు కలిగిస్తున్నాయని విదేశాల్లో చెడ్డపేరు తీసుకొచ్చిన సంఘటనలు జరిగాయి. గాంబియాలో దగ్గు, జలుబునుంచి ఉపశమనం పొందడానికి వాడే సిరప్‌లతో 66 మంది చిన్నారులు మృత్యువాతపడడం సంచలనం కలిగించింది. భారత్‌లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలి తీసుకున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

# మహిళలకు అగ్రస్థానంతోనే అభివృద్ధి!



ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా.. భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందాలనన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్య,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ట అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

- భారత కీర్తిపతాకను ఎగరేసతున్నవారు ఎందరో
- త్రిష లాంటి వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి



**న్యూఢిల్లీ,మార్చి7:** క్రీడా రంగంలో ఇటీవలే తెలంగాణకు చెందిన గొంగడి త్రిష తారాజువ్వలా దూసుకుని వచ్చారు. తన స్వయంకృషితో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారు. క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. సానియా మీర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్ లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. త్రిష లాంటి వారు దూసుకు వచ్చినా వారి సొంత కష్టమే. కోనేరు హంపి ఇలా ఎందరో ఉన్నారు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేఠీ బచావో..బేఠీ పడావో నినాదంగా మారరాదు. వీరి స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. ఎందరినో తయారు చేసుకోవాలి. త్రిష సాధించిన విజయంతో దేశంలో మహిళా క్రికెట్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది.అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.